
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 7 నవంబర్ 2025 14 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి



డిసిసి అధ్యక్ష పదవుల నియామకంపై కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మొదలయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో డిసిసి పీఠం కోసం గట్టి పోటీ కనిపిస్తోంది. పీసీసీ అధ్యక్షుడి తాజా వ్యాఖ్యలతో ఎమ్మెల్యేలు, ఛైర్మన్‌లు, సీనియర్ నేతలు బరిలోకి దిగడంతో స్థానిక కాంగ్రెస్ శిబిరాలు కదిలిపోయాయి. పార్టీ సమీకరణాలు, వర్గ రాజకీయం, వ్యక్తిగత అనుబంధాలు అన్నీ కలగలిపి డిసిసి రేసును ఉత్కంఠభరితంగా మార్చాయి. డిసిసి పదవి ఎవరికి? ఎవరికి పక్కన పెట్టబడతారు?" అన్న ఉత్కంఠ కాంగ్రెస్ వర్గాలలో నెలకొంది.

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

- అధిష్ఠానం కటాక్షం ఎవరికి...??
- కాంగ్రెస్‌లో అంతర్గత కసరత్తులు వేగవంతం
- డిసిసి అధ్యక్ష పదవులపై తీవ్ర పోటీ


# డీసీసీ పీఠం ఎవరికో?





**కరీంనగర్ జిల్లాలో** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచల రాజేందర్ రావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ కార్యకర్తల్లో ఎవరికీ పదవి దక్కుతుందన్న ఆసక్తి నెలకొంది. ఇక్కడ ప్రస్తుతం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ డిసిసి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

**పెద్దపల్లి జిల్లా** కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీగా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ పదవిలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కొనసాగుతుండగా. ఈసారి డిసిసి పీఠంను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశిస్తున్నట్టు తెలుస్తుంది. ఇంకా ఈ నియోజకవర్గం నుండి జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఊట్ల వరప్రసాద్ రామగుండం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ఐఎన్టీయూసీ సీనియర్ నేత గుమ్మడి కుమారస్వామి, మంతని నియోజకవర్గం నుండి శశి భుచన్ కాచే, చొప్పరి సదానందం, తొట్ల తిరుపతి లు డిసిసి పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు.




**జగిత్యాల**

డిసిసి అధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో అనే ఉత్కంఠ పరిస్థితులు జిల్లాలో నెల కొన్నాయి. పదవి రేసులో ప్రస్తుతం కోరుట్ల నియోజక వర్గం నుండి కల్వకుంట్ల సుజిత్ రావు, జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల నియోజకవర్గం నుండి గాజేంగి నందయ్యలు పోటీ పడుతున్నారు. వీరిలో జువ్వాడి నరసింగరావు ప్రస్తుతం కోరుట్ల నియోజకవర్గ ఇచ్చార్జిగా కొనసాగుతున్నారు. గాజెంగి నందయ్యకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతు ఉన్నప్పటికీ జీవన్ రెడ్డి ప్రస్తుతం పార్టీలో ఆటుపోట్లు ఎదురుకుంటున్నట్టు పార్టీ కార్యకర్తల్లో చర్చ కొనసాగుతుంది. ఇక కల్వకుంట్ల సుజిత్ రావు మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితంగా ఉంటారని, వారు ఇద్దరు కలిసి చదువుకున్నారని ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్ష్య పదవి సుజిత్ రావునే వరిస్తుందనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది.





**రాజన్న సిరిసిల్ల**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కొనసాగుతున్నారు. నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ప్రధానంగా నలుగురు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,సీనియర్ పార్టీ నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి ,కూస రవీందర్ ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్యతో పాటు మరికొంతమంది అభ్యర్థులు కూడా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. అయితే ప్రధానంగా ఈసారి అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిని వరించే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మహేందర్ రెడ్డితో పార్టీ అధిష్టానమే నామినేషన్ వేయించినట్లు సిరిసిల్లలో చర్చ జోరుగా సాగుతోంది.

**జిల్లాల వారీగా వర్గపోట్లు, సమీకరణాలు, రాజకీయ అనుబంధాలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, పార్టీ అధిష్ఠానం ఎవరికి తుది ముద్ర వేస్తుందన్నది రాష్ట్ర కాంగ్రెస్ లో ఉత్కంఠ రేపుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఈ నాలుగు డిసిసి పీఠాల నియామకాలు కేవలం పదవుల పంపిణీ కాకుండా, పార్టీ భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే సూచనలుగా ఉన్నాయి. ఎవరికీ పీఠం ఇస్తే, ఆ వర్గం బలపడుతుందో, ఎవరు అసంతృప్తి చెంది పార్టీకి ఇబ్బందులు కలిగిస్తారో - ఇదే ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం ఎదుట ప్రధాన సమీకరణ సమస్య.రాష్ట్ర స్థాయిలో పునర్వ్యవస్థీకరణకు కొత్త ఊపునిచ్చే ఈ నియామకాలు,"రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ మేరకు ఐక్యతతో ముందుకు సాగగలదో" అన్న ప్రశ్న అందరిలో మెదులుతుంది.**

# నేడు కరీంనగర్‌లో గవర్నర్ పర్యటన



- గవర్నర్ పర్యటన కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



సూర్య రాజన్న సిరిసిల్ల

సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఖరీఫ్ (మిగతా 2లో)

# నేడు కరీంనగర్‌లో గవర్నర్ పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారు. గవర్నర్ పర్యటన, కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని మరియు భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కాన్వాయ్ సురక్షితంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు



చేశామన్నారు. యాంటీ సాబొటేజ్ తనిఖీలు (Anti-Sabotage Checks): కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబొటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలక ప్రాంతాలలో శాశ్వత (Static) భద్రతా సిబ్బందిని మోహరించనున్నామని తెలిపారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు.కార్యక్రమం జరిగే యూనివర్సిటీ, కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం, క్షేత్ర స్థాయిలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ తగిన సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, విధిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, కమిషనరేట్ లోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

(మొదటి పేజీ తరువాయి)

సీజన్ ధాన్యం కొనుగోళ్లు, వసతులు, ధాన్యం తరలింపు తదితర అంశాలపై ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు పరిశీలించాలని, ఏమైనా స్థానిక ఇబ్బందులు పరిష్కరించాలని, ఇంకా ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈరోజు వరకు జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో 37,050 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివినప్పుడే గమ్యం సాధ్యమవుతుంది

**- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివినప్పుడే గమ్యం సాధ్యమవుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ అన్నారు. ఈ మేరకు గురువారం కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును విద్యార్థులతో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ మాట్లాడుతూ నేడు సైబర్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయని, వాటి పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. బ్యాంకుల పేరుతో, లోన్ ల పేరుతో ఓటీపీలు చెప్పాలని మోసం చేస్తున్నారని, అటువంటి ఓటీపీలకు ఎప్పుడు చెప్పకూడదన్నారు. సైబర్ పేరుతో ఎందరో అభాగ్యులు డబ్బులు పోగొట్టుకున్నారని, అటువంటి వాటి జోలికి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొందరు ఫోన్ చేసి బటన్ నొక్కాలని చెబితే అటువంటి బట్టలను నొక్కకూడదని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంత వాడినయ్యానని మీరు కూడా శ్రద్ధగా చదివి తనలాగే కావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల మాట విని పాఠశాలలో శ్రద్ధగా పాఠాలు విని కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని మడత రమేష్, సైబర్ క్రైమ్ డి ఎస్ పి రంగారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు, ఎస్సై కొట్టే ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ యూనస్ అలీ**

**సూర్య, హుజురాబాద్**

రోజురోజుకు అమాయక ప్రజలను మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలు వెతుకుతున్నారని, అనుమానాస్పదంగా వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎస్ఐ యూనస్ అలీ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ కు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా 'ఉచితం' లేదా 'ఉత్తమ ఆఫర్లు' వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు. "మేము సిబిఐ లేదా పోలీసులము మాట్లాడుతున్నాం" అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డిపి పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ కుమారుడు నేరం చేశాడు, డబ్బు పంపిస్తే కేసు మాఫీ చేస్తాం" అని పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను అస్సలు నమ్మవద్దని, ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఇలా డబ్బు డిమాండ్ చేయరని అన్నారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్, సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడు ఆత్మహత్యాయత్నం..

**- గోడ ఎక్కి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం.. - తన తల్లి కేసులో పోలీసులు న్యాయం చేయడం లేదని వాదన..**

**- మల్యాల పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్త పరిస్థితులు..**

**సూర్య, మల్యాల**

తల్లి ఆత్మహత్య కేసులో పోలీసులు న్యాయం చేయడం లేదంటూ ఓ యువకుడు ఏకంగా పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మయత్నానికి పాల్పడిన ఘటన మల్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే.జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతానికి చెందిన అఖిల్ అనే యువకుడు తన తల్లి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తన తల్లి మృతి కి కారణమైన వారిపై పోలీసులు నేటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో మానసిక శోభకు గురై న్యాయం కావాలని ఏకంగా మల్యాల పోలీస్టేషన్ ఎదుట ఉన్న గోడ పైకి ఎక్కి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. దీంతో వెంటనే



పోలీసులు అప్రమత్తమై ఆత్మయత్నానికి పాల్పడిన అఖిల్ ను అడ్డుకున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదుట కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. స్థానికులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలికి చేరుకొని గుమిగూడారు. పోలీసులు అఖిల్‌ను నియంత్రించి స్టేషన్ లోకి తీసుకెళ్లి ఈ కేసు పై విచారిస్తున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆత్మయత్నానికి పాల్పడిన అఖిల్ మాట్లాడుతూ "నా తల్లి అన్యాయానికి గురై ప్రాణాలు తీసుకుంది. ఆమెకు న్యాయం చేయాలని దోషులను వెంటనే చట్టపరంగా శిక్షించాలని పోలీసులను వేడుకున్నారు . తన తల్లి మృతికి కారణమైన వారిని శిక్షించాలని ఎస్సై పోలీసులను వేడుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో. అందుకే ఈ చర్యకు దిగాను" అని వేదన వ్యక్తం చేశాడు.ఆత్మయత్నానికి పాల్పడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మయత్నానికి పాల్పడినఘటనతో మల్యాల పట్టణంలో ఒక్కసారిగా కలకలం రేగి స్థానికులు స్పందించారు. అఖిల్ తల్లికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

"సైబర్ జాగృతి దివస్" సందర్భంగా శంకరపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్‌లో గురువారం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి విద్యార్థులకు ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఫేక్ ఐపీఓలు, పార్ట్‌టైం ఉద్యోగ మోసాలు వంటి వ్యాపార పెట్టుబడి మోసాల గురించి వివరించారు. అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్, బ్యాంకింగ్ మోసాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించారు. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలని, లేదా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల ముప్పు పై నినదించిన విద్యార్థులు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో గురువారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లీడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు "స్టూడెంట్ లెడ్ మూవ్‌మెంట్" ద్వారా మాదక ద్రవ్యాలు, కాలుష్యం, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేశవపట్నం హైస్కూల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, విద్యార్థులు నినాదాలతో ప్రజలకు సందేశం ఇచ్చారు. అనంతరం ఉపన్యాసాలు, నాటకాల ద్వారా మాదకద్రవ్యాల ముప్పు, సోషల్ మీడియా ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల డైరెక్టర్ వి. శ్రీకాంత్, కరస్పాండెంట్ రేణుక, ప్రిన్సిపాల్




కొమరయ్య, లీడ్ అకడామిక్ కో ఆర్డినేటర్ అంజి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల చైతన్య ప్రయత్నాన్ని అధికారులు, తల్లిదండ్రులు అభినందించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7 నవంబర్ 2025 3


# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున స్వామి వారి రథోత్సవం గురువారం శోభాయమానంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవింద నామస్మరణల మధ్య రథోత్సవ వేడుకలు మార్మోగాయి. అందంగా అలంకరించిన రథంపై ఉంచిన స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా, ఇందిరాచౌక్ మీదుగా తిరిగి స్వామి వారి రథం కోవెళకు చేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ,కేసిరెడ్డి నర్సారెడ్డి, ఆకుల వెంకటి, దయ్యాల శ్రీనివాస్, పడాల శంకరయ్య, లక్ష్మణరావు, పీసరి శ్రీనివాస్, ఓం ప్రకాష్, శ్రీనివాస్, గంగరాజం లతో పాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలతో ప్రమాదాల నివారణ

## - ప్రతీ వాహనదారుడు నియమాలు పాటించాలి - వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య, వేములవాడ**




రోడ్డు భద్రత నియమాలతో ప్రమాదాల నివారించవచ్చని, ప్రతీ వాహనదారుడు నియమాలు పాటించాలనీవేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పిలుపనిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో గురువారం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సమావేశం నిర్వహించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం, కండిషన్‌లో లేనటు వంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే క్రమంలో సరైన విశ్రాంతి తీసుకోవాలని, దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చునిఅన్నారు. ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలనీ, పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు. ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా,నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించరు.ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐలు రామ్మోహన్, రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# SGF రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల ఎంపిక

**సూర్య కరీంనగర్**




కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు మరో గర్వకారణం చోటు చేసుకుంది. హుజురాబాద్‌లో నిర్వహించిన SGF జోనల్ హాకీ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రాభవం చూపుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హాకీ క్రీడ ప్రాధాన్యతను వివ రిస్తూ, విద్యార్థులకు క్రీడా రంగంలో అవసరమైన అన్ని వనరులు అంది స్తున్నామని తెలిపారు. ఈ పోటీలకు అండర్-14 బాలురు: ఏ. కృతిక్ పటేల్, కే. జయంత్,అండర్-14 బాలికలు: కే. యుక్త, ఏ. నైనికా రెడ్డి, ఆకుల ఆశ్రిత,అండర్-17 బాలురు: ఎం. రితిక్ రెడ్డి, జి. అక్షిత్, అండర్-17 బాలికలు: కె. సాన్విక, జే. వర్షిక ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థు లకు పుష్పగుచ్చాలు అందజేసి రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటాలని డా. నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగుల పరికరాల పంపిణికి విశేష స్పందన

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో గురువారం నిర్వహించిన వికలాంగులు, వయోవృద్ధులకు పరికరాల ఎంపిక కార్యక్రమం నకు విశేష స్పందన వచ్చింది ఈ కార్యక్రమంలో రుద్రంగి, చందుర్తి మండలల వికలాంగులు, వయోవృద్ధులు దాదాపు 1500 మంది పాల్గొనడం జరిగింది వీరికి అవసరమైన పరికరాలు కోసం అలింకోసంస్థా నుంచి డాక్టర్స్ వీళ్ళకి ఎంపిక ప్రక్రియను నిర్వహించారు ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం, సిడిపిఓ సౌందర్య ఏసీడీపీఓ సుచరిత ఏం సి చైర్మన్ తిరుపతి వైస్ చైర్మన్ బొజ్జమల్లేశం ఎంపీడీవో రాధా, అంగన్వాడీ సుప్రవేజర్స్ శంకరమ్మ మమత కోఆర్డినేటర్ రోజా వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం కాగా ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు. కరీంనగర్‌లోని కృష్ణ సాయి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి(30)ఆపరేషన్ నిమిత్తం ఆపదలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ జాయింట్ సెక్రటరీ మడ్డి రవి చందర్ 14వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన రవిచందర్‌ను ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ సభ్యులు ఏ మహేందర్, బి. మహేశ్, జి తిరుపతి, ఎస్.నిఖిల్ తదితరులు అభినందించారు.

# ఎగువ మానేరు జలాశయంలో చేప పిల్లల విడుదల

## - 10 లక్షల 50 వేల చేప పిల్లల విడుదల

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు జలాశయంలో గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ-తిరుపతి, తహసిల్దార్ మారుతీ రెడ్డి నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మత్స్యకారులు మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాహనాలపై చర్యలు తప్పవు

## - అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి - చెత్త తరలిస్తున్న టిప్పర్ సీజ్

**సూర్య, వేములవాడ**



ప్రజలకు ఇబ్బందులు కలిగించే వాహనాలపై చర్యలు తప్పవనీ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి హెచ్చరించారు. వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పపూర్ బస్టాండ్‌లో గురువారం నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్‌లో చెత్త తరలిస్తూ, ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసి స్టేషన్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భాల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతపై పోలీస్ శాఖ కృషి చేస్తుందని భరోసా కల్పించారు.

# జూబ్లీకి బయలుదేరిన రామన్నపేట కాంగ్రెస్ నాయకులు

**సూర్య చందుర్తి**



జూబ్లీ అసెంబ్లీ ఉపఎన్నికలో ప్రచారంలో భాగంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో చందుర్తి మండలం రామన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం చేయడానికి గురువారం రోజున జూబ్లీకి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుల మహిపాల్ రెడ్డి, తిప్పని నర్సయ్య, బొడ్డు శంకర్, తిప్పని శంకర్, కోటి అనిల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవము

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామంలో గురువారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 6న జరుపుకుంటారు. ఈ దినోత్సవం వేడుకల వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ యజమానులైన రైతుల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించడం. ట్రాక్టర్లు కేవలం వ్యవసాయానికే కాకుండా, ఫ్రంట్‌బ్లేడ్, వరికోత మిషన్లు వంటి వాటితో వేలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విషయాన్ని హైలైట్ చేయడం. ట్రాక్టర్ల రాకతో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధిని స్మరించుకోవడం. చాలా గ్రామాల్లో, ట్రాక్టర్ యజమానులు డీజే సౌండ్‌లతో భారీ ఊరేగింపులు వంటి కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రెండ్ల గంగరాజు, ఉపాధ్యక్షులు గోగురి తిరుపతి రెడ్డి,చెపురి లచ్చయ్య,విలసాగర్ వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, క్యాషియర్ చేపూరి మహేష్, కార్యవర్గ సభ్యులు గోదల మనోహర్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గుడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 7 నవంబర్ 2025 4


# కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**- అధికారులకు ఆదేశం - కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**సూర్య మెట్‌పల్లి**

మండలంలోని చౌలమద్ది, రామారావుపల్లి గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్స్, టార్పలెన్లు సరిపడేలా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికా రులను ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు



చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు.ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187ను సంప్రదించాలని తెలిపారు.ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

**సూర్య ఎండపల్లి, వెల్గటూర్**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి అక్షర పాఠశాలలో సైబర్




జాగ్రూకత దివస్ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సైబర్ భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం పెంచడం ప్రధాన లక్ష్యంగా,విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగం,ఆన్‌లైన్ మోసాలు,వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు అనేది ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న సమస్య అని సైబర్ నేరాలు నుండి బయట పడాలంటే అవగాహన అప్రమత్తత అవసరం, ఈజీ మనీకి అలవాటు పడి అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో పడకండి, సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికమని, పెట్టుబడి మోసం, డిజిటల్ అరెస్టు వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అమాయక ప్రజల బలహీనతే సైబర్ నేరగాళ్ల బలంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ అందుబాటులోకి వచ్చిందనీ, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,తెలియని లింకులు ఓపెన్ చేయవద్దని,ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేసి మీ యొక్క కంప్లైంట్ నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వయోజన విద్యపై శిక్షణ కార్యక్రమం

**- ప్రతి మహిళ చదువుకోవాలి - ఎంపిడిఓ స్వరూప**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెర్ప్ శ్రీ దుర్గ మండల సమాఖ్య అధ్యక్షురాలు సంద పద్మ అధ్యక్షాతన గ్రామ సంఘం ఇద్దరు పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ సంఘం సహాయకులకు(విఓఏ) వయోజన విద్య అమలుపై ఓరుగల్లు మహాసభ సినియర్ సిఆర్పీలు జె అనిత, యండి కౌశజహ లు గురువారం శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిడిఓ స్వరూప హాజరై మాట్లాడుతు ప్రతి మహిళా చదువుకోవాలి అలాగే చదువు కుంటే ఆర్థిక లావాదేవీలు,ప్రభుత్వ పథకాల గురించి ఆరోగ్యం లాంటి వాటి గురించి తెలుసుకోవచ్చు కావున శిక్షణ తీసుకున్నవారు గ్రామాలలో అందరికి అవగాహన కల్పించి చదువు నేర్పించాలి అని సూచించడం జరిగింది సిఆర్పీలు శిక్షణలో భాగంగా ఈ క్రింది వాటి గురించి శిక్షణ ఇచ్చారు చదువుకుంటె సామజిక చైతన్యం పెరుగుతుంది,అలాగే ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావాలంభన, సమానత్వం,పిల్లల విద్య పై ప్రభావం,నాయకత్వం మార్పు,డిజిటల్ యుగంలో అనుసంధానం పై అలాగే గ్రామ సంఘాల పాత్ర లాంటి వాటి పై శిక్షణ ఇచ్చారు చివరగా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ సిఆర్పీలు వయోజన విద్య గురించి మంచి శిక్షణ ఇచ్చారు అని అభినందించడం జరిగింది ఈ శిక్షణకు హాజరైన గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులకు,విఓఏ లకు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఈఓ శ్రీనివాస్,ఎపియం మల్లేశం,సీసీలు,శ్రీనివాస్, విరాకుమార్,కమలాకుమారి,స్వరూప, అకౌంటెంట్ సుకన్య పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన అవసరం

**- పట్టణ సీఐ కరుణాకర్**

**సూర్య జగిత్యాల**



ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో బాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని కళాశాల మైదానంలో, ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పట్టణ సీఐ కరుణాకర్ ప్రత్యక్షంగా కలుసుకుని, సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాలపై వివరించారు. ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు చేయడం, షాపింగ్, ట్రేడింగ్, సోషల్ మీడియా ఉపయోగిం చడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఫోన్ కాల్స్, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు తీసుకుంటున్నారని తెలిపారు. మొబైల్ ఫోన్లో వచ్చే అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయరాదనీ, బ్యాంకు వివరాలు, ఒటిపి, ఆధార్, పాన్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదన్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలనీ, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్,అదిలాబాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లాకు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో నిర్వహించు కొనుగోలు కేంద్రాలు సంఘం చైర్మన్ ముప్పాల రామచంద్ర రావు ఆధ్వర్యంలో గురువారం తుంగూరు, చేర్లపల్లి, కందెనకుంట, మోతీ నగర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు తహసిల్దార్ సుజాత, వ్యవసాయ అధికారి తిరుపతి, ఆర్ఐ రాహుల్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శిరీష, వినోద్, జీపీఓలు నరేందర్, రఫీ సంఘం పాలకవర్గ సభ్యులు రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



## జోరుగా సాగిన మండల స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు

**సూర్య,రాయికల్**

మండలంలోని భూపతి పూర్ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు క్రీడా శాఖ ఉపాధ్యాయులు తెలిపారు.ఈ పోటీల్లో భాగంగా అండర్ 14,17 బాల బాలికలకు పరుగు పందెములు,షాట్ పుట్, డిస్కస్ త్రో,లాంగ్ జంప్,హైజంప్ పోటీలు నిర్వహించడం జరిగిందనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్,పీడీ,లు,పి.ఈ.టి,లు, రాజ్ గోపాల్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, సుప్రియ, ప్రతాప్, గంగధర్, రవీష్, సత్య, తుకారాంలు పాల్గొన్నారు.

## ట్రైన్ ఎంపీడీవోలకు క్షేత్రస్థాయిలో శిక్షణ

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గ్రూప్ 1 ద్వారా ఎంపీడీవోలుగా నియామకం అయినా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో గణేష్, మెట్ పల్లి ఎంపీడీవో సురేష్ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు క్షేత్రస్థాయి



పర్యటనలో భాగంగా పాఠశాల, నర్సరీ, పల్లె ప్రకృతి వనము,అంగన్వాడీ, కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి, గ్రామపంచాయతీ రికార్థుల నిర్వహణ గురించి వారికి వివరించారు. ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మరియు మండల పరిషత్ విధులు ఉపాధి హామీ పనులు, సంక్షేమ పథకాలు, స్వచ్ఛభారత్ మిషన్ మరియు ఇంజనీరింగ్ పనులపై ఎంపీడీవో వోదెల రామకృష్ణ పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ని కలిసిన పట్టణ, కాంగ్రెస్, మైనారిటీ నాయకులు

**సూర్య మెట్‌పల్లి**

తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని పట్టణ కాంగ్రెస్, ముస్లిం మైనారిటీ నాయకులు సోహెల్, తలహా, షేక్ మహమ్మద్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు పట్టణ ముస్లిం మైనారిటీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమస్యలపై మంత్రితో చర్చించారు.

# దళితులు ఏ మతంలో ఉన్న దళితులే....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

దళితులు మతం మారినంత మాత్రాన అగ్రవర్ణాలు కారు! ఏఐసిఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేటకు చెందిన పల్లె శాంతిరాజ్ కుల మతాలకు అతీతంగా విభిన్నమైన సామాజిక కార్యక్రమాలు చేస్తూ 23 సార్లు తన రక్తాన్ని దానం చేసిన సామాజిక కార్యకర్తగా ఉండడం వల్ల తన సేవలను గుర్తించిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దపాటి విజయ రాజు పెద్దపల్లి జిల్లా కేంద్రం క్రిస్టియన్ కాలనీలోని చర్చిలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఏఐసిఎఫ్ కోఆర్డినేటర్ గా పల్లె శాంతిరాజును నియమించారు. తన నియామకానికి కృషి చేసిన విజయరాజుకు పల్లె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజు మాట్లాడుతూ.. దళిత క్రైస్తవ నేపథ్యమున్న ఉద్యోగులను కొందరు టార్గెట్ చేస్తూ.. ఉద్యోగాలను మేము తొలగిస్తామంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తుండడం



విచారకరమన్నారు. దళితులు ఏ మతంలో ఉన్న అది క్రైస్తవ్యమైన హిందూయిజమైనా ముస్లిం, బౌద్ధ, జైన మతాలైనా.. దళితులు దళితులుగానే ఉంటారనీ పేర్కొన్నారు. ఇతర మతంలోకి వెళ్ళినంత మాత్రాన దళితులు అగ్రవర్ణాలుగా చూడడం లేదని సత్యాన్ని గుర్తించాలని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో మతానికి కులానికి లంక పెట్టి చూడడం క్రైస్తవులను ఆర్థికంగా ఎదగకుండా చేయడంలో కుయుక్తి కోణం ఉందని పేర్కొన్నారు. ఒక దళితుడు బౌద్ధిజం తీసుకుంటే అతడు బౌద్ధ మతాన్ని అంగీకరించి, దళితుడుగానే ఉంటున్నాడు. కానీ క్రైస్తవ మతం తీసుకుంటే అతడు తన యొక్క కుల రిజర్వేషన్ కోల్పోవడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు? దేశంలోని పౌరులు ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించే ప్రాథమిక హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలియజేశారు. నేడు దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాథమిక హక్కుల హననం జరుగుతున్న క్రమంలో క్రైస్తవులు.. ముఖ్యంగా దళిత నేపథ్యం ఉన్న క్రైస్తవులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అణిచివేతను అడ్డుకోవడానికి క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పిలుపునిచ్చాడు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వేసిన బాలకృష్ణ కమిషన్ నివేదికను త్వరగా సమర్పించాలని బాధిత వర్గాలకు న్యాయం చేకూర్చాలన్నారు. లేదంటే 2007లో రంగనాథన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం దళిత క్రైస్తవులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుందని త్వరలోనే బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మేధావులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం**

**- నవీన్ యాదవ్ ప్రచారంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి సజ్జు, మాజీ సర్పంచ్ ఎండి ఖలీముద్దీన్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకు లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడా, తావాకల్ నగర్ ,జై ప్రకాష్ నగర్ కాలనీ ,అంబేద్కర్ నగర్, ఇంజనీర్స్ కాలనీ, అలీ నగర్, సైన్ నగర్ ప్రాంతాల్లోముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సార య్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, వారు కోటీశ్వరులు కావడానికి తెలంగాణ రాష్ట్ర సొమ్మును దోచుకున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లు బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్ వైపే చూస్తున్నారని ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు ధైర్యంగా ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. వారి వెంట రమేష్, శ్రీకాంత్, సతీష్, హాజీ, శ్రీనివాస్ తదితరులున్నారు.

## క్రాంతి గ్రామైక్య సంఘం సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామంలో గురువారం క్రాంతి గ్రామైక్య సంఘం సమావేశం జరిగింది. సీనియర్ సిఆర్పిలకు, గ్రామ సంఘం సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి సెర్ప్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సుధాకర్, డిపిఎం ఐబి రవి, ఏపీఎం నర్సమ్మ, ఏపిఎం పద్మ, సిసిలు శ్రీధర్, శంకర్,వివోఏ లు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన మానసిక దివ్యాంగుల పాఠశాల

**-సుల్తానాబాద్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సూర్య- సుల్తానాబాద్**



రాబోయే 15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ నిర్మాణంలో ఉన్న మానసిక దివ్యాం గుల పాఠశాల, వృద్ధాశ్రమం పనులను, కేంద్రీయ డ్రగ్ స్టోర్ లను ఆక స్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ సుల్తానాబాద్ లో నిర్మాణమవుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి 15 రోజులలో ప్రారంభిం చాలని ఆదేశించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్ కోసం 40 మంది పిల్లలు వచ్చిన నేపథ్యంలో తల్లితండ్రులతో సంప్రదిస్తూ రెగ్యులర్గా పిల్లలు పాఠ శాలలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు అవసరమైన బోధన సామాగ్రి, ఆట వస్తువులు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం కేంద్రీయ మందుల గిడ్డంగి లను ఆకస్మికంగా పరిశీలించి రామగుండం వైద్య కళాశాలకు మందుల సరఫరా రెగ్యులర్ గా ఉండాలని తెలిపారు. డ్రగ్ స్టోర్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఉన్న జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, స్టోర్ ఫార్మసి సిబ్బంది శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరివేసుకొన యువకుడు ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నీరటి రాజు(31) తరచూ మద్యం తాగేవాడు. మృతుడు నీరటి రాజు భార్య ఈ నెల 3 న తన ఇద్దరు కొడుకులను తీసుకొని తల్లిగారి ఊరైన ముత్తారం మండలం పారుపల్లి కి వెళ్ళింది. మద్యం మత్తులో గురువారం గంగారంలో గల తన ఇంటిలో దూలముకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం పై కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వెంకటేష్ తో పాటు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుడు రాజుకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## 5258 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో ఇప్పటి వరకు 5258 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు బేగంపేట వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు. రత్నాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు గురువారం వేశారు. గ్రామంలో సుమారు 240 పశువులకు టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. మండలంలో అక్టోబర్-15 తారీకు నుంచి నేటి వరకు 5258 పశువులకు వేసినట్లు తెలిపారు మిగతా గ్రామాల్లో వారంలో మిగిలిన పశువులు అన్నిటికి పూర్తి గా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అత్తె.మల్లికార్జున్, గోపాలమిత్రులు కుమార్, జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సింగరేణి పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లు, అడ్రియాల, డిపార్ట్మెంట్ ల వద్ద మేనేజ్మెంట్ కు మెమోరడం అందచేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు, సొంత ఇంటి పథకం, అలవెన్స్లపై పెర్క్స్, మారుపేర్లు, డిస్మిస్ అయిన కార్మికులకు గురించి, జూనియర్ అసిస్టెంట్, వికె, జెకె లో పర్మనెంట్ ఎంప్లాయిస్, 150 మాస్టర్ల నిబంధన సర్క్యూలర్ ఎత్తివేత వంటి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఏం.ఆర్.సి.రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిలు, సేఫ్టీ, మైన్స్ కమిటీ మెంబర్స్, జిఎం కమిటీ మెంబర్, క్యాంటీన్, టెంపుల్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**-మంథని సిఐ బి.రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు పట్ల అవగాహన ఉండాలని మంథని సిఐ బి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ లో భాగంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని విటిసి కార్యాలయంలో ట్రైనీ అభ్యర్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కి సిఐ బి.రాజు హాజరై మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానితుల నుంచి ఫోన్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్-పే, గూగుల్-పే, ఈ-కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్లు గా చెప్పుకుంటూ ఫోన్ చేస్తూ మీ బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాగే వివిధ పద్ధతుల్లో బ్లాక్ మెయిల్ చేసే విధంగా సైబర్ నేరగాళ్లు వ్యవహరిస్తున్నారని ప్రతి ఒక్క సెల్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలకు గురైనపుడు వెంటనే టోల్-ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్, ఏఎస్ఐ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

**- రిపంట నష్టానికి ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇవ్వాలి - కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

**సూర్య కరీంనగర్**

మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. రైతులు ఇంత అరిగోస పడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్వయంగా ఆయనే సివిల్ సప్లై మంత్రిగా ఉండి కూడా, కనీసం ఒక్క రివ్యూ కూడా పెట్టిన దాఖలు లేవు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలతో రైతులతో



మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు. ఇప్పుడు ఎన్నికైన చొప్పదండి శాసనస భ్యుడు ఎక్కడుంటాడో ఎవరికి తెలియదు అన్నారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది, ఇందుకేనా అని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల నుండి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 300 పైచిలుకు కొనుగోలు సెంటర్లు ఉంటే, ఇప్పటివరకు పది నుండి పదిహేను శాతం వరకే సెంటర్లు ప్రారంభోత్సవం జరిగినాయి అని, అన్నారు. దయచేసి ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లకు నల్లగింజ, తేమ ఉన్నా, రైస్ మిల్లర్లు వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని, పత్తి రంగు మారినా, మ్యాచర్ తో సంబంధం లేకుండా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు చేయాలి

**- డంపింగ్ యార్డ్ రద్దుకై కమిషనర్‌కు వినతి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై అత్యంత ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ నిర్మాణ ప్రతిపాదనలను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయ తలపెట్టిన డంపింగ్ యార్డ్ పనులను నిలిపి వేయాలని కోరుతూ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యకు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ గణేష్ నగర్ గుట్టల్లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం టెండర్ నోటీసు జారీ చేసిందని అన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం



వలన హుజురాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురి కాబడే అవకాశం ఉన్నందున ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణము పనులు రద్దు చేయాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, పర్యావరణం మారిపోతుందని, ప్రజల ఆరోగ్య దుస్థితిని అధికారులు గుర్తించుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ను విరమించుకోవాలని అన్నారు. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవలసిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వంకి తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి ప్రజాసంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, మెరుపుల రత్నం, ఆకుల సదానందం, కొలిపాక శంకర్, సాగర్, శ్రీనివాస్, కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, సాంబయ్య, దొంత హరికిషన్, రమేష్, వీరస్వామి, ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య గంగాధర**



ప్రతి మహిళ భద్రత, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు విద్యార్థులకు తెలిపారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం మహిళ పోలీసులు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అన్నారు. ఇంటిలో ఉన్న మహిళలకు విద్యారులు అన్ని విషయాలలో అవగాహన ఉండేలా వివరించాలని అన్నారు. గ్రామ ప్రజల్లో మహిళా హక్కులు, వ్యక్తిగత భద్రతపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యంగా తెలిపారు. మహిళలపై వేధింపులు, మహిళా భద్రతా చర్యలు, షీ టీమ్స్ పాత్ర, అలాగే "గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌అంశాలపై విద్యార్థులకు వివరించారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవల్సిన అవసరముందని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**- ఆర్డీఓ రాధాబాయి - కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ**

**సూర్య రుద్రంగి**

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆర్డీఓ రాధాబాయి అధికారులకు సూచించారు. రుద్రంగి మండల కేంద్రంలోని సోసైటీ, వ్యవసాయ మార్కెట్ యాడ్‌లలో



డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ రాధాబాయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచులు, లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వరిధాన్యమును మ్యాచర్ను పరిశీలించి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు గురి చేయవద్దని సొసైటీ, డిసిఎంఎస్ కొనుగోదారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, ఆర్ఐ శ్యామ్, డీసీఎంఎస్ ఇంచార్జ్ గడ్డం స్వామిలతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మటన్ షాప్ యజమాని మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలో మటన్ షాప్ నిర్వహిస్తున్న మొగిలి దుర్గయ్య గుండెపోటుతో గురువారం హఠాన్మరణం చెందారు. మార్కెట్ చౌరస్తాలో మటన్ షాప్ దుకాణంలో మటన్ అమ్ముతున్న క్రమంలో గుండెపోటు రావడం



జరిగింది. ఈయన రాంనగర్ లో నివాసం ఉంటుండగా, స్వగ్రామం మందమర్రి. ఈయనకు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఈయన మృతికి మేకల మార్కెట్ నాయకులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల.వెంకన్న,అల్వాల తిరుపతి, బనుక.అంజయ్య, బత్తిని ఐలయ్య,ఖాజా పాషా తదితరులు సంతాపం వెలిబుచ్చారు.

## పాదయాత్ర బృందం కర్ణాటక సరిహద్దుల్లో ప్రవేశం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నుండి శబరిమల వైపు ప్రస్థానం చేసిన మహా పాద యాత్ర బృందం ఈరోజు కర్ణాటక రాష్ట్రంలో అడుగు



పెట్టింది. గురుస్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో 12-10-2025న ప్రారంభమైన ఈ పాదయాత్రలో సుమారు 120 మంది అయ్యప్ప స్వాములు పాల్గొంటున్నారు. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను దాటుకున్న స్వాములు, కర్ణాటక సరిహద్దు చేరుకుని భూదేవి అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమల దిశగా పాదయాత్రను కొనసాగించారు. పూజా కార్యక్రమంలో గడప నాగరాజు గురుస్వామి, డి. సంపత్ గురుస్వామి, ప్రణవ్ స్వామి, సాయి స్వామి, శివ స్వామి, చంటి శ్రీను స్వామి, రాము స్వామి, సేవ శ్రీను స్వామి తదితర గురుస్వాములు పాల్గొన్నారు.

## అపూర్వంగా ఆత్మీయ సమ్మేళనం

**సూర్య రామడుగు)/ కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారంలో వింటేజ్ రిసార్ట్‌లో ఆర్మ్డు రిజర్వుడు 2009 బ్యాచ్‌కి చెందిన 40 మంది పోలీస్ కానిస్టేబుల్‌లు ఒక్క చోట చేరి ఆత్మీయ సమ్మేళనను జరుపుకున్నారు. నేటికీ 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కర్రె రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమ్మేళనాన్ని నిర్వహించారు.

## ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్, యాంటీకరప్షన్ నేషనల్ చైర్మన్ పర్యటన

**సూర్య కరీంనగర్**

RGN హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ ఉమ్మడి జిల్లాలో నేషనల్ చైర్మన్ నాయుడు పర్యటించారు. ఈ




పర్యటనలో భాగంగా పలు సేవా కార్యక్రమాలపై విచారణ జరిపారు అలాగే పలు జిల్లాలో జరుగుతున్నటువంటి అన్యాయాలపై మనం ఎలా నిలదొక్కాలని ఆయన ప్రతి జిల్లా లోని అధ్యక్షులకు, సభ్యులకు ఆయన సూచించారు అదే కాకుండా మానవ హక్కులను ఎలాగా వినియోగించుకోవాలని మనం మన సమాజంలో అందరికీ తెలిసేలా చెప్పాలని తెలిపారు. అలాగే ప్రతి జిల్లాలో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఈ కార్యక్రమంలో ప్రతి జిల్లాలోని అధ్యక్షులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ దేవానంద్ నాయుడు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మిలుకూరి తిరుపతి రెడ్డి నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఆకుల చందు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొట్టే చంద్రయ్య ఎగిడి శ్రీనివాస్,ప్రతి జిల్లాలోని అధ్యక్షులు ఉపాధ్యక్షులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో దొంగతనం...

**- వ్యవసాయ బావి వద్ద కాపర్ వైర్ స్టార్టర్ చోరీ**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ - కనపర్తి గ్రామాల మధ్య గల వ్యవసాయ బావి (మోటార్ పంపుసెట్) వద్ద కాపర్ వైర్ స్టార్టర్ చోరీకి గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. ఈ స్టార్టర్ విలువ సుమారుగా రూ. 10,000 ఉంటుందని బాధితుడు నాంపల్లి కుమారస్వామి తెలిపారు. వ్యవసాయ పనులకు కీలకంగా ఉండే మోటార్ స్టార్టర్ చోరీకి గురికావడంతో, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు నీరందించే సమయంలో ఇలాంటి సంఘటన జరగడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వాపోతున్నారు.

## ఎలక్ట్రిక్ పోల్‌ను పూర్తిగా కప్పేసిన వెల్లి చెట్టు

**- ప్రజల్లో ఆందోళన**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

ఒక నివాస ప్రాంతంలో విద్యుత్ పోల్ పైకి విస్తరించిన వెల్లి చెట్టు పూర్తిగా పెరిగి తీగల వరకు చేరింది. ఈ మొక్కను ఎవరూ తొలగించకపోవడంతో, దట్టంగా పెరిగిన ఆకులు, కొమ్మలు తీగలను పూర్తిగా కప్పేశాయి. వర్షాలు, గాలులు పడే సమయంలో షార్ట్ సర్క్యూట్ లేదా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి, అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఈ మొక్కను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగాక కాదు, ముందుగానే స్పందించాలని వారు కోరుతున్నారు.

### ప్రభుత్వ హాస్పిటల్ అవినీతిపై

# కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కి లీగల్ నోటీస్

- అవినీతి అధికారులను సస్పెండ్ చేసి ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలి
- ప్రభుత్వ హాస్పిటల్ రూ.4.50కోట్లకుపైగా అవినీతి కుంభకోణం పై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా కలెక్టర్, సీపీ, ఇతర అధికారులకు లీగల్ నోటీసు
- ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన 4.50 కోట్ల అవినీతి కుంభకోణంపై ఎలాంటి చర్యలు తీసుకోనందున, అవినీతి అధికారులైన డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నవీన అదే స్థానంలో కొనసాగించడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ హెరీంశాఖ, హెల్త్ మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ సెక్రటరీ, తెలంగాణ స్టేట్ విజిలెన్స్ కమిషన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్, సీపీ, డైరెక్టర్ జనరల్ యాంటీ కరప్షన్ బ్యూరోకు లీగల్ నోటీస్ పంపించినట్లు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. గురువారం కరీంనగర్లో జిల్లా AIFB కార్యాలయంలో అల్ ఇండియా యూత్ లింగ రాష్ట్ర కన్వీనర్ రావుల ఆదిత్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత, ప్రశాంత్, సుధామ్ తో కలిసి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ జనరల్ హాస్పిటల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చెందిన రూ.4,50,00,000/- దుర్వినియోగం చేయడం వంటి కుంభకోణంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ అజయ్ ప్రసాద్, డాక్టర్ నవీన, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అప్పటి విచారణ అధికారి డాక్టర్ కె. లలితా దేవి 08-01-2024న కరీంనగర్లోని అప్పటి డీఎంహెచ్ వో యొక్క విచారణ నివేదిక కాపీ జిల్లా కలెక్టర్ కి ఇచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులపై చట్టపరమైన మరియు క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదు. అందుకే బండారి శేఖర్ ఒక బాధ్యత కలిగిన పౌరుడిగ వీరిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని లీగల్ నోటీసు పంపించడం జరిగింద న్నారు.అవినీతి అధికారులు ఎటువంటి బిల్లులు సమర్పించకుండా ఒకరితో ఒకరు కుమ్మక్కుయి గొలుసు చర్యల్లో పాల్గొన్నారని తేలింది. 2021 నుండి 2024 వరకు కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లోని అప్పటి సూపరింటెండెంట్, ఇతర వైద్యులు హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ (HDS) నిధులు, కాయకల్ప్, TVVP, TSMSIDC, మరియు ఆసుపత్రి నిర్వహణ కోసం డీజిల్ మరియు పెట్రోల్ ఖర్చులు వంటి అనేక విభాగాల కింద 4.50 కోట్లు పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారు. అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డ డాక్టర్ కృష్ణ ప్రసా డాక్టర్ కృష్ణ ప్రసాద్ (అప్పటి సూపరింటెండెంట్, జిల్లా జనరల్ హాస్పిటల్, కరీంనగర్ ఇప్పుడు సూపరింటెండెంట్, టీవీవీపీ కరీంనగర్), డాక్టర్ నవీన (ప్రస్తుతం ఆర్ఎంఓ, జిల్లా ప్రధాన కార్యాలయ ఆసుపత్రి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ మొహమ్మద్ అలీమ్, డాక్టర్ రత్నమాల, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతిలతో పాటు B.N.S చట్టం సెక్షన్ 316, 317, 318 మరియు అవినీతి నిరోధక చట్టం యొక్క U/Z సెక్షన్ 13(1)(\c) & (d) నిబంధనల కింద ప్రాసిక్యూట్ చేయబడతారు. పబ్లిక్ సర్వెంట్స్ ఎంక్వైరీ యాక్ట్, 1950 కింద వారి ఆస్తుల అసమానతపై విచారణ, దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా ఈ లీగల్ నోటీస్కు మా అడ్వకేట్‌కి సమాధానం ఇవ్వని యెడల న్యాయస్థానంలో చట్టపరంగా పోరాడతానని తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను విస్మరిస్తుంది

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా టీఎన్జీవో కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, పెన్షన్ అన్యాయం, రిటైర్మెంట్ ప్రయోజనాల ఆలస్యం, ఉద్యోగులపై దాడులు, 317 జీవో ప్రభావం వంటి అంశాలపై సమావేశంలో విశదంగా చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి 1-9-2004 తర్వాత నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ అందకపోవడం తీవ్ర అన్యాయం అని, అదే సమయంలో ప్రజాప్రతినిధులు పెన్షన్ పొందడం వ్యవస్థపరమైన అసమానత అని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పును కూడా ప్రభుత్వం అమలు చేయకపోవడం ఆందోళనకరమన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలల తరబడి ఆలస్యం కావడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఇది ఉద్యోగులనే కాకుండా నిరుద్యోగులకూ నిరుత్సాహం కలిగిస్తున్నదని అభిప్రాయపడ్డారు.ఉద్యోగులపై జరుగుతున్న దాడులను ఖండించిన ఆయన, అలాంటి చర్యలపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న ఉద్యోగులను ఏసీబీ అనవసరంగా వేధించకుండా న్యాయపరమైన విచారణ జరగాలని సూచించారు.అలాగే 317 జీవో, జిల్లాల పునర్విభజన, జోన్ల విధానం కారణంగా పదోన్నతులు నిలిచిపోవడం, హెచ్ఆర్ఏ తగ్గడం, ఉద్యోగుల కుటుంబాలు విడిపోవడం వంటి సమస్యలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబర్ జాగ్రూక్తా దివస్‌లో భాగంగా సైబర్ అవగాహన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు "Cyber Jagrooktha Diwas" కార్యక్రమం భాగంగా, తిమ్మాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపులే BC వెల్ఫేర్ స్కూల్లో సైబర్ అవగాహన సదస్సును ఎల్ఎండి కాలనీ పోలీసులు నిర్వహించారు.ఈకార్యక్రమంలో తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ విద్యార్థులకు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఆన్‌లైన్ మోసాలు, మహిళల భద్రత, సోషల్ మీడియాలో జాగ్రత్తలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించరాదని, ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్, సిబ్బంది,విద్యార్థులు, బోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యస్.జి.యఫ్. రాష్ట్ర స్థాయి పోటీలకు పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సి. హెచ్ భువన రెడ్డి,యస్.జి.యఫ్.రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు.ఇటీవల సిరిసిల్ల జిల్లా కొత్తపేట గ్రామంలో జరిగిన సిరిసిల్ల జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నాలుగు జిల్లాల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో సి.హెచ్ భువన రెడ్డి అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనది. రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, కొస్గి గ్రామం, మహబూబ్ నగర్ జిల్లాలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 69వ యస్.జి.యఫ్. బాల బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థిని పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రవీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్‌లు అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎల్ఎండి కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీలో పదవ తరగతి చదువుతున్న నిర్విఘ్న అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అలాగే పదవ తరగతి చదువుతున్న శృతి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రొక్కం భాస్కర్ రెడ్డి, పిడి బన్నీ లాల్‌ను, విద్యార్థినులను అభినందించారు.

## మొబైల్ అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

భగవతి ఆర్విన్ ట్రీ స్కూల్స్‌లో "Scroll Control - మొబైల్ అవగాహన కార్యక్రమం"ను నేడు ఘనంగా ప్రారంభించారు. ఛైర్‌పర్సన్ బి. రమణ రావు, అకాడెమిక్ డైరెక్టర్ ప్రతాప్ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించారు. విద్యార్థుల్లో మొబైల్ వినియోగంపై జాగ్రత్తలు, సమయపాలన, డిజిటల్ నియంత్రణపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం అని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కిట్లు, పోస్టర్లు, స్లోగన్ల ద్వారా మొబైల్ వ్యసన నివారణపై సందేశాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటవిడుపులో చిన్నారుల జలకాలాట

**- ఆనందంగా గడిపిన చిన్నారులు**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దాసరి ఉత్కర్ష దాసరి ఆరీష్ తరుణ్ గౌరీ అనే చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి కార్తీక పౌర్ణమి రోజు సెలవు కావడంతో మండలంలోని మోతే వాగులో ప్రవహిస్తున్న నీటిలో కాసేపు జలకలాడారు. కానీ ఈ చిత్రాన్ని చూస్తే ఊటీ కొడైకెనాల్ లాగా ఉంది కదూ... కానీ రామడుగు మండలం మోతే వాగు పక్కనే అందమైన చెట్లతో ఉండి వాగులో నీరు ప్రవహిస్తుంది. చిన్నారులు జలకలాడుతున్న దృశ్యాన్ని సూర్య ప్రతినిధి తన కెమెరాలో బంధించి క్లిక్ మనిపించారు.

## బీసీలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**సూర్య కరీంనగర్**



బీసీ జేఏసీ నాయకులు దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా లో ఉన్న రాజ్యాంగ సిద్ధాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు.అందుకోసం నవంబర్ 13వ తేదీన స్థానిక కలెక్టరేట్ ముందు ధర్మదీక్ష చేపడుతున్నామని తెలిపారు. రేపు శాతవాహన యూనివర్సిటీలో జరగబోయే గవర్నర్ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు, నారోజు రాకేష్ చారి, రంగు సంపత్ గౌడ్, ఆది మల్లేశం, మాదాసు సంజీవ్, వాయిల రాజ్ కుమార్, కాసరాజు, గాజ ప్రజ్యోత్, ఆశిష్ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, కాయతోజి బ్రహ్మచారి, కుసుంబ ఆదర్, నితిన్, రాజేష్ గౌడ్, బిసి జేఏసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుక

**- వృద్ధులకు, విద్యార్థులకు పండ్ల పంపిణీ**

**సూర్య వీణవంక**

మాజీ ఎంపిటిసి జీడి దేవేందర్ తన కుమార్తె జన్మదినం సందర్భంగా వృద్ధులకు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి జీడి దేవేందర్ తమ కూతురు జన్మదినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులతో కేక్ కట్ చేయించి, వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన



చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు. ప్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత హెడ్ మాస్టర్ మండల అధికారుల సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ప్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## - జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి,రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు నిర్వహించగా,ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదా రులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు



పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మిగతా లబ్ధిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. అనంతరం రాళ్లపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇన్చార్జి కలెక్టర్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన మౌలిక సదుపాయాల తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి,డీపీఓ శర్పుద్దిన్, తహసిల్దార్ జయంత్,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు,చుక్క రాజశేఖర్,జూపల్లి రాజేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో మెరవాలి..



## - జిల్లా క్యాతిని దేశవ్యాప్తంగా చాటాలి..

## - విద్యలోనూ రాణించాలి..

## - కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్..

**సూర్య తిమ్మాపూర్**

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ బాలికలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 17 స్పోర్ట్స్ మీట్ ను తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయనకు ఎంజెపి పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడా పతాకాలను ఎగరవేసి క్రీడా జ్యోతిని వెలిగించారు. కోకో ఆటను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి కోకోను ప్రారంభించారు.




తిమ్మాపూర్ ఎం జె పి పాఠశాలలో ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, పాఠశాలకు జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక దారిద్యత పెరుగుతుందని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి చెందిన వారు కష్టపడి గెలుపు కోసం ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఎం జె పి పాఠశాలకు మంచి పేరు ఉందని, అలాగే క్రీడల్లో సైతం రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే విద్యతో పాటు ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక కోటా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సరిత, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, రిటైర్డ్ సూపరిండెంట్ అంజయ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాహసిల్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

## - ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న తహసిల్ కార్యాలయ భవనాన్ని ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ద్వారకగత్తిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ జయంత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,అధికారులు తదితరులు ఉన్నారు.

# 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ చౌరస్తా వద్ద గల సర్వే నంబర్ 138 లో 100 కోట్ల విలువ గల 20 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని అట్టి స్థలాన్ని స్వాదీనం చేసుకోవాలని జగిత్యాల పట్టణ 35 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. సుమారు 70 సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపల్ అధికారులు పెట్రోల్ బంకు నిర్వహణకు 4 గుంటల స్థలం కేటాయిస్తే అందులో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మిగతా 16 గుంటల స్థలం కబ్జా చేసి కమర్షియల్ గా వాడుకొంటున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. హైదరాబాద్ లో హైడ్రా తరహాలో చట్టం అమలు చేసి జగిత్యాలలో కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోవాలని కోరారు.

# రేచపల్లి బీట్ అధికారి సస్పెండ్.

## - సెక్షన్ అధికారిపై వేటు పడే అవకాశం...!

**సూర్య సారంగాపూర్**

అడవులను రక్షించి పర్యావరణం పరిరక్షించాల్సిన అధికారులు చెట్ల నరికివేత లో నిర్లక్ష్యం వహించినందుకు గాను సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ బీట్ అధికారి నరేష్ ను సస్పెండ్ చేసినట్లు జగిత్యాల రేంజ్ అధికారి పద్మయ్య తెలిపారు. రేచపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో అక్రమ కలప రవాణా నిరోధించడతో పాటు చెట్ల సంరక్షణలో పూర్తిగా విఫలమైనందున విచారణ జరిపిన ఉన్నతాధికారులు బీట్ అధికారి నరేష్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు పేర్కొన్నారు. కాగా ఇదే విషయమై రేచపల్లి ఫారెస్ట్ సెక్షన్ అధికారి పై వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామ బీట్ అధికారి కొద్ది రోజుల క్రితం సస్పెండ్ కావడం గమనార్హం. సారంగాపూర్ మండలం నుండే అటవీ అధికారులు సస్పెండ్ కావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత అధికారులు లోతైన విచారణ జరిపితే అటవీ అధికారుల అక్రమ కార్యకలాపాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా అడవులను రక్షించాల్సిన అధికారులు అక్రమ కలప వ్యాపారులతో కుమ్మక్కై మామూళ్లు దండుకోవడం బహిరంగ రహస్యమేనని చర్చ జోరుగా జరుగుతుంది. ఇటీవల ఓ గ్రామంలో ఒక ట్రాక్టర్ లోడ్ అక్రమ కలపను పట్టుకున్న అధికారులు రేంజ్ తరలించినట్లు తెలిసింది. మారుమూల మండలమైన సారంగాపూర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ కలప నిరోధం తోపాటు అడవులను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి లో 473 మంది డిపెండెంట్‌లకు క్లియరెన్స్

## - 8 నెలల తరువాత...నియామక పత్రాలు... ?

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో మెడికల్ ఫిట్ అయి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఈ మధ్య కాలంలో తీపి కబురు అందే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కారుణ్య నియామకంలో మెడికల్ ఫిట్ అయి ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఈ నెల 12వ తేదిన కొత్తగూడెం వేదికగా సింగరేణి కారుణ్య నియామకంలో భాగంగా మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు నియామక పత్రాలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా అందజేయనున్నట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

### టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో

# ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజె వజ్రోత్సవ వేడుకలు

సూర్య జగిత్యాల



ఐ ఎఫ్ డబ్ల్యూ జే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలోఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్లో టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, మేనేని రవీందర్రావు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని కొనియాడారు. ఈ సంఘం దేశంలోనే ప్రథమ జర్నలిస్టు సంఘం అని తెలిపారు. సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను వివరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవ రాజు, రేణకుంట శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ముబిన్, దశరథం, సంయుక్త కార్యదర్శులు కాంతారావు, మాకు రాయలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగారెడ్డి , జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, సంఘ సభ్యులు, బాస మహేష్, శ్రీధర్, కృష్ణ కుమార్, గంగాధర్, రమేష్, అజయ్ కుమార్, రాజశేఖర్, సతీష్ రెడ్డి, సురేష్, అబ్దుల్ కరీం, రాజ్ కుమార్ , గుండారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

**- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

సూర్య తిమ్మాపూర్



పట్టుకోసం పాకులాడుతున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం జూబ్లీ హిల్స్ నియోజవర్గం పరిధిలోని షేక్ పేటలో ఆయన పార్టీశ్రేణులతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలుపు ద్వారా హైదరాబాద్ నగరంలో పట్టు సాధించేందుకే భారత రాష్ట్ర సమితితోపాటు భారతీయ జనతా పార్టీలు పాకులాడుతున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడం ద్వారా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. రెండు పర్యాయాలు ఈ నియోజవర్గానికి ప్రాతినిథ్యం వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిందేమీ లేదని, అలాగే బీజేపీ వల్ల అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందు కే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. బీజేపీ,బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాలను నమ్మొద్దని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్నమనేని నర్సింగ రావు, శంకరపట్నం అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, గన్నేరువరం, శంకరపట్నం మండలాల పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, నాంపెల్లి తిరుపతి, కోరం రాజి రెడ్డి, ఎం సదానందం,ఎగ్గని రమేశ్, వెంగళ శ్రీనివాస్, సంతోష్, వెంకటేశం, చింతం కుమార్, మల్లేశం, ఆడెపు అజయ్, మహేందర్ రెడ్డి, షారుఖ్, ఇసామొద్దీన్, రాజయ్య, దశరథం, మహేశ్, సాంబయ్య, మాతంగి అనిల్,బుర్ర తిరుపతి గౌడ్,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఉదయ్, మాంకాళి మల్లికార్జున్, సంగు వేణు, నందికొండ తిరుపతి పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

సూర్య సిరిసిల్ల టౌన్




రాజ్యాంగ పరిరక్షణ కోసం నవంబర్ 26న ఢిల్లీలో తలపెట్టిన రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాల ను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవంబర్ 26న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాని కి సంబంధించిన కరపత్రాన్ని మాల మహానాడు జిల్లా నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ...వెలికి గురైన సమూహాలకు అస్తిత్వ చైతన్యాన్ని కలిగించిన భారత పౌరులకు హక్కులు కల్పించిన ఓటు చైతన్యంతో ప్రజాస్వామ్య పాలనను ఎన్నుకునే మహత్తర అవకాశాన్ని రాజ్యాంగం ద్వారా అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద ఎజెండాలకు జెండాగా పనిచేస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా నవంబర్ 26న ఢిల్లీలో తలపెట్టిన రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి రాజ్యాంగ హక్కుల సాధన సభలో పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని జాతీయస్థాయిలో మాల మాల ఉపకులాల సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఉద్యమించనున్నట్లు తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాల మాల ఉపకులాలు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు మాలే కిషోర్, నియోజకవర్గం ఇంచార్జ్ ఎల్ల రాజకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ కిరణ్బం,దుర్గి మండలాధ్యక్షుడు ఏసు కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రావణ్, సదానందం నరేష్,లింగాల దాసు రెడ్డి,సురేష్, తిరుపతి,దేవానందం తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

సూర్య ఎండపల్లి



రైతులు దళారీల బారినపడి నష్టపోవద్దనే ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని ఉండేడ, మారేడుపల్లి, ముంజంపల్లి, గ్రామాలలో గురువారం రోజున ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బి.మనోహర్ రెడ్డి, సీఈఓ సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , పొలోజీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, గాజుల విజయ్, మేకల సంతోష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలసాని మల్లేశం గౌడ్, ఆవుల తిరుపతి, గుండ సదానందం, లింగారెడ్డి, రైతులు, పోతు తిరుపతి, ఆడెపు మదనయ్య, ఆవుల లచ్చయ్య, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, నిర్వాహకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

### ఈనెల 9న పద్మశాలి డైరెక్టర్ పదవులకు ఎన్నికలు

సూర్య సిరిసిల్ల టౌన్

మధ్యాంతరంగా నిలిచిపోయిన సిరిసిల్ల పట్టణ పద్మశాలి ఎన్నికలకు తిరిగి నగారామోగింది. మిగిలిపోయిన పదవులకు ఈనెల 9న ఎన్నికల నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి ప్రకటించారు.సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. రెండు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కార్యవర్గం, కొన్ని డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవం కాగా కోర్టు ఉత్తర్వులతో మధ్యంతరంగా ఫలితాలను నిలిపి వేశారు.తిరిగి ఈనెల 9 ఆదివారం రోజున డైరెక్టర్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి తెలిపారు.పోటీలో ఉన్న డైరెక్టర్ అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలి..

**- జిల్లా పంచాయతీ అధికారి రేవంత్..**

సూర్య మెట్‌పల్లి రూరల్ :-



గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధానికి అధికారులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ అన్నారు. గురువారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ప్రతి రికార్డ్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాన్ని, డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని, గ్రామ పంచాయతీ ద్వారా ప్లాస్టిక్ ను సేకరించి నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట డి ఎల్ పి ఓ. సుదర్శన్ నాయక్, ఎంపీ ఓ మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి రవికుమార్, కరోబార్ వాసాల రాములు, ఎఫ్ ఏ. సురేష్ ఉన్నారు.

### ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలి

**- జగిత్యాల ఆర్టీసి బస్ డిపో మేనేజర్ కల్పన**

సూర్య జగిత్యాల టౌన్



ప్రమాదాల నియంత్రణకు డ్రైవర్లు కృషి చేయాలని జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రమాదాలపై గురువారం నాడు జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన ఆధ్వర్యంలో జగిత్యాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయాణికులు బస్సు ఎక్కినప్పుడు దిగుతున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని బస్సు ఆగిన తర్వాతనే దిగాలని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ బస్సు ఎక్కడం గానీ దిగడం గాని చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం జగిత్యాల పట్టణ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ వాహనం నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులను, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రవి కిరణ్, డిపో మేనేజర్ కల్పన, ఎం.ఎఫ్ కవిత, స్టేషన్ మేనేజర్ రవీందర్ రావు, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకై మౌన దీక్ష

**సూర్య, సిరిసిల్ల టౌన్**

బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసి తీరాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జ్యోతిభా పూలే విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ బీసీ శ్రేణులు మౌన దీక్ష చేశారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకై పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించి రాజ్యాంగ సవరణ చేయవలసిన సమయం ఆసన్నమైనదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ చూపాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని బీసీ సంఘాలను,రాజకీయ



పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు పోరాడుతూనే ఉంటామని బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు గల్లి నుంచి రాజధాని నగరం వరకు బీసీ ఉద్యమం,బీసీ వాదం బలపడిందని అందులో భాగంగా గత నెలలో 18వ తేదీన నిర్వహించిన బీసీ బంద్ విజయవంతం కావడమే అందుకు నిదర్శనమని హన్మాండ్లు అన్నారు.బీసీ రిజర్వేషన్లను సాధించుకొని తీరుతామని ఎంత వరకైనా తెగిస్తామని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు అన్నారు.రాష్ట్ర బీసీ జేఏసీ తీర్మానం మేరకు అన్ని జిల్లాలలో బీసీ ఉద్యమం బలోపేతం అయిందని రోజువారి కార్యక్రమాలు చేపడుతూ చివరగా ఢిల్లీలో పార్లమెంట్,మోదీ ఇంటిని ముట్టడిస్తామని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు.ఈ మౌన దీక్ష నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు తడుక కమలాకర్,బోయిని శ్రీనివాస్,బూర ఆంజనేయులు,చెన్నమనేని రాజకుమార్, దుబాల కొండయ్య,తోట్ల రాములు యాదవ్,కందుకూరి రామాగౌడ్,ఇల్లంతకుంట తిరుపతి,కంచర్ల రాజు, తోట్ల మల్లేశం యాదవ్,కోడం రవి,చిలక శ్రీనివాస్, సామల తిరుపతి,అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట -ఎర్నాస్ పల్లే రోడ్డు మరమ్మత్తుచేపట్టిన తాజా మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ లు.

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని రహీంఖాన్ పేట -ఎర్నాస్పల్లే గ్రామాల మధ్య వున్న ప్రధానరోడ్డు గుంతలమయం కాగా తాత్కాలిక మరమ్మత్తుల పనులను తాజా మాజీ సర్పంచ్ బిళ్ళవేణి పర్శరాములు,మాజీ ఉప సర్పంచ్ బత్తిని ఆంజనేయులు కలిసి గురువారం చేయించారు.గతంలో వర్షానికి గుంతలు ఏర్పడగా వాహన దారులకు ఇబ్బందులు ఎదుర్కొగా రోడ్డు పై మట్టి పోయించి ట్రాక్టర్ ద్వారా చదును చేయించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అదే రోడ్డుపై గుంతలు య్యాయి. మరోసారి రోడ్డును మరమ్మత్తుపనులను చేపట్టి పూర్తి చేసినందున పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కముటం లక్ష్మయ్య, రాజయ్య, పరశురామ్, ఎండి బిక్కన్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బిఎస్.లత.

**సూర్య, మెట్‌పల్లి:-**



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్.లత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీ సేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫేక్ కాల్ తో ఓ తండ్రి ఆవేదన

**సూర్య, హుజురాబాద్**

సైబర్ నేరగాళ్లు చేసిన ఫేక్ కాల్ తో తన కొడుకుకు ఏమైందోనని ఆవేదన చెందిన ఓ తండ్రి తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆసుపత్రి పాలైన సంఘటన హుజురాబాద్ లో జరిగింది. వివరాలలోకి వెళ్తే... హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి కి చెందిన మాసాడి లక్ష్మణ రావు అనే వ్యక్తి కుమారుడు కొన్నేళ్లుగా అమెరికాలో ఉంటున్నాడు. కాగా గురువారం లక్ష్మణ రావు కు పోలీసుల పేరుతో మీ కుమారుడు నేరం చేశాడు మా కస్టడీలో ఉన్నాడు... మీరు తొమ్మిది లక్షలు చెల్లించాలని ఫోన్ వచ్చింది. దీంతో ఆందోళన చెందుతున్న లక్ష్మణ రావుకు కొద్దిసేపు తర్వాత మరో కాల్ వచ్చింది. ఏఐ సాంకేతికను ఉపయోగించి తన కొడుకు మాట్లాడినట్లుగా నాన్న నన్ను వీళ్లు కొడుతున్నారు కాపాడు అంటూ కొడుకు ఏడుస్తూ ఉండడంతో ఆందోళన చెందిన లక్ష్మణ రావు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు వివరిస్తూ ఉండగానే తీవ్ర మానసిక ఒత్తిడి గురైన ఆయన పోలీస్ స్టేషన్ లో అనారోగ్యానికి గురయ్యాడు. వెంటనే అతడిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యూనస్ అలీ మాట్లాడుతూ ఫేక్ కాల్స్ నమ్మకూడదని, అనుమానాస్పదంగా ఉండే ఏ ఫోన్ కాల్స్ వచ్చిన భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, డబ్బులు ఎవరికి ఇవ్వరాదని అన్నారు.

## పాన్ షాప్,లాడ్జీలలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.

**- గంజాయి మత్తుపదార్థాల గుర్తింపు కోసం నార్కోటిక్స్ జాగిలాలతో తనిఖీలు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు నార్కోటిక్స్ పోలీసు జాగిలాలతో పట్టణంలోని లాడ్జిలు పాన్ షాపులతో పాటు జన సమర్థ ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేశారు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆదేశాల మేరకు గంజాయి తదితర మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలాలతో తరచూ జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో,పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే విస్తూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసినా,అమ్మినా,సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నర్సింగాపూర్ విద్యార్థి.

**సూర్య, చందుర్తి**




ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 హ్యాండ్బాల్ బాలికల విభాగంలో సిరిసిల్ల జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుచున్న ఎర్రం హేమ అనే విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 7 నుండి 9 వరకు కొస్గి నారాయణపేట మహబూబు నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిందని వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టిపల్లి అశోక్ తెలిపారు ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జితేందర్ మాటా డుతూ పాఠశాల స్థాయి నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థులు చురుకుగా ఉంటారని అలాగే ఆటలు శారీరక,మానసిక, ఉల్లాసానికి తోడ్పడతాయని తెలిపారు, విద్యార్థిని రాష్ట్ర స్థాయి లో సెలెక్ట్ కావడం పట్ల ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, జి శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, మహేష్,బన్నాజీ, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, కార్తీక్, సాగర్, అశోక్, గ్రామస్తులు, యువకులు హేమను అభినందించారు .

## పాఠశాలల్లో స్నేహిత ఫిర్యాదుల పెట్టెలు

### - షీ టీం పర్యవేక్షణలో అమలు

### - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థుల్లో ధైర్యం, భరోసా పెంపొందించే లక్ష్యంతో జిల్లాలోని ప్రతి పాఠశాలలో స్నేహిత కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కళాభారతిలో జరిగిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత, రక్షణ, ఫోక్సో చట్టం, గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసి, వాటిని షీ టీం పర్యవేక్షిస్తుందని వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులైనా ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నమ్మకం, భరోసా కల్పించడం సామాజిక బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పిడి స్వరూపారాణి, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత, అదనపు డిఆర్డిఓ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తదితర అధికారులు, ఐసిడిఎస్%-%మెప్మా%-%డిఆర్డిఏ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తులు సమర్పించాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు -2025 కొరకు ఈనెల 20లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థల నుండి ఆన్లైన్ %ఀఎంఓఀవఔ్రీఊఅస్ఘుఋఖు.ఢ్రశీఇ.ఱఅ% ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, హైదరాబాద్ లో జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం-2025 సందర్భంగా రాష్ట్రస్థాయి లో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారిక అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు.ఇతర వివరాలకు 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు చెల్పూర్ విద్యార్థి ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో చదివే జి. రామ్ చరణ్ ఎంపికయ్యాడు. ఈనెల 6 నుండి ఏడుళ్ల బయ్యారం లో 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ - 17 బాలుర కబడ్డీ విభాగంలో జిల్లా నుండి అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాడని, చరణ్ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. అనురాగ, ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, క్రీడాకారులు అంజయ్య లు అభినందించారు.

## సైబర్ నేరాల పైన అవగాహన.....

**సూర్య, గొల్లపల్లి :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ నేరాల పైన ఎస్సై %వీ%. కృష్ణ సాగర్ రెడ్డి అవగాహనా సద్దస్సు నిర్వహించారు. అనంతరం శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరుగు పలు విధాల గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ అయిన తర్వాత తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను, సూచనలను తెలియజేశారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్, %్గాజూని ఒఱఱశ్రీవం% , ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫోటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలిపారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1930 కు ఫోన్ చేసి గాని, %ఔఱఙ.ఎఎవఱఔఙఱఅఏ.ప్ర్రశీఇ.ఱఅ% లో గాని, పోలీస్ స్టేషన్ను వచ్చి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది గ్రామస్తులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరణ

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల ప్రత్యేక అధికారిగా షరీఫోద్దీన్ జిల్లా పంచాయతీ అధికారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ,ఎంపీఓ మీర్జా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దొంతుల రమేష్, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన కళ్ళు మన జీవితానికి వెలుగు

## - వాటిని కాపాడుకోవడం చాలా ముఖ్యం -లయన్స్ క్లబ్...ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## - క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవ ంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని క్లబ్ మీడియా ఇంచార్జి,మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు, డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆపరేషన్ అవసరమైన వాటిని గుర్తించి వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి



ఆసుపత్రికి తరలించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 500 మందికి ఉచిత కంటి ఆపరేషన్ లను అన్ని వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించి చేయించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా, కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవన ప్రమాణాన్ని మెరుగు పరుస్తుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కదారి కళాదర్ రెడ్డి, ఎల్‌సీఎఫ్ కో-ఆర్డినేటర్ మోలుమురు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ నాడెం లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజన్న, స్థానిక నాయకులు సందేవేన కుమార్,పబ్బా మొగిలి, బోగే సతీష్, తన్నీరు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 అధికారి బోగ సతీష్ కు ఓసీపీ-1లో ఘన సన్మానం

### - తోటి సింగరేణి ఉద్యోగులు గజమాలతో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో 331వ ర్యాంక్ తో అర్హత సాధించి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ కరీంనగర్ కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారిగా బోగ సతీష్ నియమితులయ్యారు. తాను పనిచేస్తున్న సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళుతున్న బోగ సతీష్ ను గురువారం తోటి ఉద్యోగులు, కార్మిక సంఘం నాయకులు, అధికారులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో గజమాల, శాలువాలు, బహుమతులు, జ్ఞాపికగా అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గోపాల్ పూర్ పద్మశాలి వ్యవసాయ కుటుంబానికి చెందిన బోగ సతీష్ ఎంటెక్ చదివి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా 2016లో అర్జీ-2 ఏరియా వర్క్ షాప్ లో నియమింపబడి సంవత్సరంన్నర క్రితం ఓసీపీ-1కు బదిలీపై వచ్చి తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి, అందరి మన్ననలను పొంది, సింగరేణి దగ్గర ప్రాంతంలోనే పోస్టింగ్ ఇవ్వడం సంతోషకరమన్నారు. వారి సేవలను కొనియాడుతూ, గతంలో వారు సిండికేట్ బ్యాంకు పిఓగా, కేడీసీసీ బ్యాంక్ క్లర్కుగా, రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్ గా.. పలు ఉద్యోగాలకు అర్హత సాధించి, నియమింపబడి గ్రూప్-1 పరీక్ష ఫలితాల అర్హతకు దగ్గరగా వచ్చిన తన కోరిక త్వరలో నెరవేరాలని, తాను పద్మశాలిగా, వారి కులానికి సంబంధించిన విభాగంలోని అధికారి గా నియమింపబడిన సందర్భంగా సంతోషంగా పనిచేస్తూ, మరింత పేరు తెచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, అదనపు మేనేజర్ ఎల్.వినాయక్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి దుగ్యాల. తిరుపతి రావు, టీబీజీకేఎస్ నాయకులు అల్లం తిరుపతి, ఐఎన్టియుసి నాయకులు రమేష్ రావు, కొండల్ రెడ్డి, రామచంద్ర రావు, రఘునాథ్, కామ తిరుపతి, భాస్కర్, నవీన్, రత్నం, వెంకటరమణ, భోగ రామస్వామి పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పిఎం నేషనల్ అప్రెంటీషిప్ మేలా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పరిసర ప్రాంతాలకు చెందిన ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థుల కోసం ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా ఈ నెల 10వ తేదీ సోమవారం జగిత్యాలలోని ధరూర్ క్యాంపు లో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడుతుందని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు ఎల్ అండ్ టి కంపెనీ, వరుణ్ మోటార్స్, స్కెండర్ ఎలక్ట్రికల్స్, రాణే ఇంజిన్వాల్వ్, పాజిటివ్ ఎనర్జీ సొల్యూషన్స్, విండ్ పవర్, టాటా మోటార్స్, ఆదర్శ మోటార్స్, వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు. అప్రెంటిషిప్ చేయదలచిన అభ్యర్థులు ముందుగా %www.apprenticeshipindia.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకొని, తగు పత్రాలతో హాజరు కావాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం కె. రాజేశ్వర్ రెడ్డి (ట్రైనింగ్ ఆఫీసర్) సెల్: 9618593941 సంప్రదించాలని సూచించారు.

## సింగరేణి ప్రతిభ కోల్ ఇండియా స్థాయిలో ప్రదర్శించాలి

### - ఎస్.ఓ.టూ. జీఎం రామ్మోహన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ప్రతిభ కోల్ ఇండియా స్థాయిలో ప్రదర్శించాలని రామగుండం-3 ఏరియా ఎస్.ఓ.టూ. జీఎం మొలుమురి. రామ్మోహన్ అన్నారు.. రామగు ండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %ం% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి హాకీ పోటీలను నిర్వహించా రు. ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటు జిఎం యం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లా లన్నారు. అంతేకాకుండా కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సింగరేణి పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఓ పి.రాజేశం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్ ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 జీఎం కార్యాలయం లో "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్"

### - ప్రారంభించిన ఎస్ఓటు జీఎం రాముడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీ.ఎం.పీ.ఎఫ్) ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియా లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపైన్ నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని ఆర్జీ-2 ప్రాంత ఆఫీసియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం. రాముడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏజీఎం (పర్సనల్) అరవింద్ రావు మాట్లాడుతూ ఈ శిబిరం నవంబర్ 6, 7 తేదీల్లో రెండు రోజుల పాటు కొనసాగుతుందని, రిటైర్డ్ ఉద్యోగులు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మొదటి రోజు కార్యక్రమంలో పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు వంశీధర్, వేణు, వెల్ఫేర్ ఆఫీసర్లు సాయి కృష్ణ, అజీజ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు బకాయిల విడుదల చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

**సూర్య జగిత్యాల అర్బన్**



గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు కొనసాగిస్తున్న నిరవధిక బంద్ కు మద్దతుగా జగిత్యాల లోని పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది గురువారం కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం ద్వారా ఉన్నత విద్య కుంటు పడే అవకాశం ఉందని, కళాశాల నిర్వహణ యజమానులకు భారంగా మారి, సిబ్బందికి వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరినారు. సిబ్బంది అంతా కళ్ళకు గంతలు కట్టుకొని కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేసి కార్యాలయ ఈవో కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోప మునీందర్ రెడ్డి, మల్లికార్జున్, నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి సురేష్ సుమారు 200 మంది అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్న జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్తులకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.గురువారం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామితో పాటు దిగువ తిరుపతిలో కొలువై ఉన్న పద్మావతి అమ్మవారిని ఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే అందేలా,వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను జిల్లాల వారీగా వేయాలని మొక్కినట్లు తెలిపారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులివ్వాలని,కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా రాష్ట్రంలో అర్హులైన జర్నలిసస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇప్పించేలా చూడాలని స్వామిని కోరానని కిషన్ రెడ్డి తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రభుత్వం జర్నలిస్తులతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించేలా పాలన అందించేవిధంగా స్వామి వారు దీవెనలు ఎల్లవేళలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉండాలని మొక్కుకున్నానని కిషన్ రెడ్డి తెలిపారు.వెంట పెండ్యాల శశిధర్ రెడ్డి-శ్రీలత , రాళ్ళబండి చంద్రశేఖర్ రెడ్డి - సాహితీ , పెండ్యాల సుజాత,విజయ, శారద, పవిత, కమల, గౌతమి, గౌరీ,పద్మ, భవాని, శైలజ, లక్ష్మి,వికాస్ రెడ్డి - మౌనిక , అబ్బిడి మల్లారెడ్డి, అబ్బిడి లక్ష్మా రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి గౌతమ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పాతురి రవీందర్ రెడ్డి,సుధీరెడ్డి రమేష్ రెడ్డి, అబ్బిడి రాజిరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, బండ అశోక్ రెడ్డి, తదితరులున్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు.

**సూర్య,రాయికల్**




భూపతిపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో విజ్డం హై స్కూల్ రాయికల్ కి చెందిన 8 మంది క్రీడాకారులు 12 విభాగాల్లో పథకాలు సాధించి జిల్లాస్థాయి కి ఎంపికయ్యారు.పాలడుగు శ్రేష్ఠ(డిస్కస్ త్రో గోల్డ్), దొంగ రేష్మ(200మీ రన్నింగ్ సిల్వర్ ),పడకంటి జాహ్నవి(డిస్కస్ త్రో సిల్వర్ ),చిదుమల్ల శాన్విక(100మీ, 200మీ, లాంగ్ జంప్‌లో గోల్డ్ ),నోసిన మనీశ్వర్ సాయి(లాంగ్ జంప్, హై జంప్ లో సిల్వర్ ),కొత్త అక్షిత్(లాంగ్ జంప్, హై జంప్ లో గోల్డ్, 200 మీ రన్నింగ్ లో సిల్వర్), కాసారపు మహీధర్(డిస్కస్ త్రో లో సిల్వర్ )పథకాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఈ నెల 14,15 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని ఎస్ జిఎఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్, పిఈటీ రవిష్ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను విజ్డం హైస్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి అభినందించారు.

# పంచాయతీరాజ్ శాఖ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - తుది దశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - వివిధ శాఖల పనులపై సమీక్ష సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో విద్యా శాఖ, పంచాయతీ, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ భవనాలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద జిల్లాలో మొదలు పెట్టిన పనులపై వివిధ శాఖల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో 49 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు కాగా, పలు భవనాలు పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను పూర్తి చేసి, పిల్లలను ఆకట్టుకునే రంగులు వేయాలని, నీటి వసతి మిషన్ భగీరథ ద్వారా కల్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భవిత కేంద్రాల భవనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గడువు పెట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 13 కేజీబీవీల్లో మంజూరు అయిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు మంజూరు అయిన పనులను వెంటనే మొదలు పెట్టి 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్ల పనులను పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని సూచించారు. ఇంకా మొదలు పెట్టని పనులకు వెంటనే టెండర్లు చేయాలని, గడువులోగా పూర్తి చేయించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పనులను పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, జీ సీ డీ ఓ పద్మజ, డీ పీ ఓ షర్పుద్దీన్, డీ డ బ్ల్యూ ఓ లక్ష్మీరాజం పాల్గొన్నారు.

# విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు

**సూర్య చందుర్తి**

మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్ఠ తేవాలని బీజేపీ నాయకులు చన్నమనేని వికాస్ రావు అన్నారు. ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను గురువారం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలం లోని మల్యాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వేములవాడ బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి వికాస్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్నమనేని వికాస్ రావు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు వికాస్ రావు తెలిపారు. విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య, కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్, మాజీ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కూపెల్లి రాజశేఖర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చింతకుంట సాగర్, ప్రధానకార్యదర్శులు పెరుక గంగరాజు, షిర్డీ మల్లేశం, నాయకులు చింతకుంట గంగాధర్, లోకోజ్ సతీష్, మేడిశెట్టి శ్రీహరి, చిలుముల హన్మయ్య చారి, మట్కాము మల్లేశం, పత్తిపాక శ్రీనివాస్, తోట శంకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం...

**సూర్య మెట్‌పల్లి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమైందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హిమాంగూడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, ప్రజాసేవ పట్ల కట్టుబాటున్న నాయకుడిగా నవీన్ యాదవ్‌ను గుర్తించారని, ఆయనను ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ విజయం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై గట్టి విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకం ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం ఆ ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమములో కిషన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి, మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోరే రాజకుమార్, మహమ్మద్ జాఫర్, రాజేందర్, రాజేష్ సయిబుద్దీన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**

**సూర్య - సుల్తానాబాద్,**

మండలంలోని రైతులకు అందుబాటులో ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు.. గురువారం మండలంలోని తొగర్రాయి, మంచిరామి, కనుకుల, రాముని పెల్లి, అల్లిపూర్, మద్దికుంట, సుద్దాల తదితర గ్రామాలలో ఆయా సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రకాశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి కటింగులు లేకుండా కాంట వేయాలని, కాంట్రా వేసిన తర్వాత రైతులతో, మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులతో ఎలాంటి సంబంధం ఉండకుండా చూడాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం వచ్చేలా ఆరబెట్టుకొని కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మన్లు కోట వీణ రాజ మల్లారెడ్డి, గడ్డం మైపాల్ రెడ్డి, మార్కెట్ లో డైరెక్టర్ ఇల్లెందుల శ్రీనివాస్ గౌడ్, పడాల అజయ్ గౌడ్, పోలు అంజయ్య, మల్యాల శ్రీనివాస్, కాసర్ల అనంతరెడ్డి, మీస సత్తన్న, వైస్ చైర్మన్ కొమ్మిడి వెంకట్రామిరెడ్డి, నారాయణ, చక్రధర్ సత్యనారాయణరావు మినుపాల దిల్లేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఆలయ డైరెక్టర్ నృత్య ప్రదర్శన

**సూర్య, సెంటినరీ కాలనీ**

కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వయం భూ శ్రీ ఆది వరాహ స్వామి ఆలయంలో నిర్వహించిన నృత్య కార్యక్రమంలో ఆలయ మాజీ డైరెక్టర్ భూపెల్లి జ్యోతి మహిషాసుర మర్దిని నృత్య రూపకంతో పలువురి ప్రశంసలు



అందుకున్నారు. ఇప్పటికే ఎన్నో నృత్య ప్రదర్శన ఇస్తు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నో అవార్డులు రికార్డులు అందుకున్నారు. కళ కి వయస్సు తో పని లేదని, కళ పట్ల ఆసక్తి అంటే చాలని, చిన్నతనంలో నేర్చుకున్న కళని మర్చిపోకుండా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## రైతుల శ్రేయస్సే సెస్ సంస్థ లక్ష్యం!

**- సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి**

**- బాధిత రైతుకు పరిహారం అందజేత**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన తిక్కల జగన్ చెందిన గొర్రె ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించడంతో, సెస్ సంస్థ తరపున నష్టపరిహారంగా రూ.7 వేల ఆర్థిక సహాయ చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి గురువారం బాధిత రైతుకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ సంస్థ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు తెలియజేయాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల శంకర్, నోముల లింగారెడ్డి, సెస్ ఏఈ దివ్య, అనిల్ పాల్గొన్నారు.

## మండలంలో నష్టపోయిన వరి పంటల సర్వే.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలములో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల వరి పంటల సర్వే మండలంలోని 17 గ్రామాల్లో కొనసాగుతుంది. మండలంలోని సుందరగిరి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని అంజలి సుందరగిరితోపాటు ఉల్లంపల్లి గ్రామంలో గురువారం నష్టపోయిన రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి రైతు భరోసా యాప్ ద్వారా జిపిఎస్ తో అనుసానించబడిన ఫోటోల ద్వారా పంట నష్టాన్ని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరి పంటలు నష్టపోయిన రైతులు తమను సంప్రదించాలని, నష్టపోయిన పంటను పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారు.

## జూబ్లీహిల్స్‌లో గడపగడపకు ప్రచారం

**- కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ... కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలరాజు, మానుక సత్యం, బొర్ర రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి కంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ హరి కృష్ణ పరామర్శ

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్‌లో అతికం రాజశేఖర్ గౌడ్, కుటుం బానికి ఇటీవల వారి నాన్న మరణించగా కంటెస్టెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ హరికృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్, ప్రవీణ్ రాజ్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

**-13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి -భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**
**-రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం -మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయాలి**
**-ఏ ఒక్క పని పెండింగ్ లో ఉండకూడదు -పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు**
**-అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సీఎండీ నూనావత్ బలరాం నాయక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ నూనావత్ బలరాం నాయక్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు.




మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించిన అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటి వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, మోకాళ్ళ తిరుమల రావు, కోల్ మూమెంట్ ఈడి బదావత్ వెంకన్న జాదవ్, ఫారెస్ట్రీ అడ్వైజర్ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్), మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, ఇంకా వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు ప్రత్యక్షంగానూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని సోమాజిగూడ 288 బూత్ పరిధిలో గల శ్రీనగర్ కాలనీలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ప్రణవ్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో జూబ్లిహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, జూబ్లిహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఇది అక్కడి ప్రజలు గమనించారని, దీంతో గెలుపు సునాయాసం అని అన్నారు.

## ఆది వరాహ స్వామి ఆలయంలో చిన్నారుల గజ్జపూజ (అరంగేట్రం)

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వయంభూ శ్రీ ఆది వరాహ స్వామి ఆలయంలో చిన్నారుల గజ్జపూజ (అరంగేట్రం) మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో నటరాజ నృత్య నికేతన్ 8వ కాలనీ నాట్య గురువులు టి. రవి కుమార్ మాస్టర్ శిష్య బృందానికి గజ్జ పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది. ఇట్టి కార్యక్రమం శ్రీ ఆది వరాహ స్వామి ఆలయం మాజీ డైరెక్టర్, నృత్య కళాకారిణి భూపెల్లి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు రామానంజం పిల్లలను ఆశీర్వదించి నటరాజ స్వామి ఆశీస్సులు అందజేసారు. ఉపేంద్ర వ్యాఖ్యానం లో చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి ఎగ్జామ్ ఫీజు భారీగా వసూలు

**-డీఈఓ కు ఫిర్యాదు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు 10వ తరగతి ఎగ్జామ్ ఫీజు భారీగా వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాధికారి కి టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ బాధ్యులు ఎండి వాజిద్ వినతిపత్రం అందజేశారు. పదవ తరగతి కి ఎస్ఎస్ సి బోర్డు పరీక్ష ఫీజు ప్రకటించడం జరిగిందని, పదో తరగతి పరీక్ష ఫీజు 125 రూపాయల నుండి 150 మించకూడదని, 125 రూపాయలు తీసుకోవాల్సిన పాఠశాలలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అదనంగా పదో తరగతి ఎగ్జామ్ ఫీజు పేరు మీద 1500 రూపాయల నుండి 2000 వరకు వసూలు చేస్తున్నారని, ఇదేమిటి అని యాజమాన్యాన్ని అడిగితే మేం అనేక ఎగ్జామ్ లు పెడుతున్నామని, అందుకు మేము తీసుకుంటున్నామని వారు సమాధానం చెప్పడం జరుగుతున్నదన్నారు. ఈ విధంగా జరుగుతున్న విద్యాధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటివరకు అదనంగా వసూలు చేసిన ఎగ్జామ్ ఫీజు తిరిగి విద్యార్థులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు రెమ్మ సతీష్, రాజేష్, నారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**-మంథని సిఐ బి.రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు పట్ల అవగాహన ఉండాలని మంథని సిఐ బి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ లో భాగంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని విటిసి కార్యాలయంలో ట్రైనీ అభ్యర్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కి సిఐ బి.రాజు హాజరై మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానితుల నుంచి ఫోన్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దన్నారు.

## ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలి

**- జగిత్యాల ఆర్టీసి బస్ డిపో మేనేజర్ కల్పన**

**సూర్య జగిత్యాల టౌన్**




ప్రమాదాల నియంత్రణకు డ్రైవర్లు కృషి చేయాలని జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రమాదాలపై గురువారం నాడు జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన ఆధ్వర్యంలో జగిత్యాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు, ఆర్టీసి సిబ్బందికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయాణికులు బస్సు ఎక్కినప్పుడు దిగుతున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని బస్సు ఆగిన తర్వాతనే దిగాలని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ బస్సు ఎక్కడం గానీ దిగడం గాని చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం జగిత్యాల పట్టణ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ వాహనం నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులను, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రవి కిరణ్, డిపో మేనేజర్ కల్పన, ఎం.ఎఫ్ కవిత, స్టేషన్ మేనేజర్ రవీందర్ రావు, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రాంతి గ్రామైక్య సంఘం సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామంలో గురువారం క్రాంతి గ్రామైక్య సంఘం సమావేశం జరిగింది. సీని యర్ సిఆర్పిలకు, గ్రామ సంఘం సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి సెర్ప్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సుధాకర్, డిపిఎం ఐబి రవి, ఏపీఎం నర్సమ్మ, ఏపిఎం పద్మ, సిసిలు శ్రీధర్, శంకర్,వివోఏ లు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లాస్థాయి 100 మీటర్స్, 200 మీటర్స్ రన్నింగ్ పోటీలకు రామాజీపేట్ విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ తెలిపారు. మండలం లోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రామాజీపేట విద్యార్థినీలు గుర్రం అలేఖ్య గోల్డ్ మెడల్ 100 మీటర్లు, 200 మీటర్ల పరుగులో సాధించడం జరిగింది. అలాగే గుర్రం నందిని డిస్కస్ త్రోలో మొదటి బహుమతి సాధించడం జరిగిందనీ, దీపక్ హై జంప్ ద్వితీయ స్థానం సాధించడం జరిగిందనీ ఆయన తెలిపారు. కాగ విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి నీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## సింగరేణి పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ వ్యాప్తంగా పెండి ంగ్ లో ఉన్న మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఎఐటి యుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ లోని ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లు, అడ్రియాల, డిపార్ట్మెంట్ ల వద్ద మేనేజ్మెంట్ కు మెమోరడం అందచేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు, సొంత ఇంటి పథకం, అలవెన్సుపై పెర్క్స్, మారుపేర్లు, డిస్మిస్ అయిన కార్మికులకు గురించి, జూనియర్ అసిస్టెంట్, వికె, జెకె లో పర్మనెంట్ ఎంప్లాయిస్, 150 మాస్టర్ల నిబంధన సర్క్యూలర్ ఎత్తివేత వంటి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెమోరాండం అందచేశారు.

# తుఫాన్ వల్ల తెగిపోయిన కాలువ పనులు పూర్తి చేయాలి

- సి పి ఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చిగురుమామిడి మండలం నుండి భీమదేవరపల్లి మండలం వరకు ప్యాకేజీ 3 లో పెండింగ్ పనులు చేయాలని, భూ సేకరణ కు 67 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ వ్రాసిన సిపిఐ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి. ఇటీవల కురిసిన భారీ మొ%శీ%థా తుఫాన్ వల్ల వరద కాలువలు తెగిపోయా యని,వాటి వల్ల తీవ్ర నష్టం జరిగిందని,కాలువ పనులకు సంబంధించి ప్యాకేజీ 3 లో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని,భూ సేకరణ కోసం 67 నిధులు విడుదల చేయాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు,మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బుధవారం నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ వ్రాశారు.శ్రీరామ్ సాగర్ వరద కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకుగాను చిగురుమామిడి మండలం ఇందుర్తి కెనాల్ నుండి భీమదేవరపల్లి మండలం వరకు ప్యాకేజీ



3 లో చేపట్టాల్సిన పనుల కోసం నిధుల విడుదల మూలంగా జాప్యం జరిగి పనులు నిలిచిపోయాయని,ఆ పనులు నిలిచిపోవడం మూలంగా ఇందుర్తి, ముదిమాణిక్యం, ముల్కనూరు,లంబాడి పల్లి, సీతారాంపూర్,పీచుపల్లి,రేకొండ గ్రామాల మీదుగా సైదాపూర్ మండలం మరియు భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల వరకు కెనాల్ పనులు చేయడానికి భూసేకరణ కోసం 67 కోట్ల రూపాయలు అవసరమవుతాయని, ఎస్టిమేట్లు వేయబడ్డాయని,రాష్ట్ర స్టాండింగ్ కమిటీలో కూడా ఉన్నాయని, సూపర్ స్ట్రక్చర్స్, బ్రిడ్జిలు,కల్వర్టులు నిర్మించడం వలన అవి వరదలకు కొట్టుకుపోయి గండ్లు పడుతున్నాయని, నూతన స్ట్రక్చర్లు,కల్వర్టులు,నిర్మాణం పూర్తి చేయడానికి ప్రతిపాదనలు పంపినారని తెలిపారు. ఇటీవల సంభవించిన మొ%శీ%థా తుఫాను వర్షాలకు వరద కాలువ తెగిపోయి రైతులు వేసుకున్న పంట పొలాలు కొట్టుకుపోయాయని, ఇసుకమేటలు పెట్టడం వల్ల రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారని,కాలువ పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో రైతులకు సాగునీరందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ప్యాకేజ్ ౩ లో నిలిచిపోయిన పనులు పూర్తి చేయుటకు యుద్ధ ప్రాతిపదికన భూ సేకరణకు ఆరు కోట్లు,కొత్తగా భూసేకరణకు 10 కోట్ల రూపాయలు విడుదల చేయాలని,ఇదివరకు పనిచేస్తున్న ఏజెన్సీ ఇంకా 15 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయాల్సి ఉందని కొత్తగా మంజూరు చేయబడిన 42 కోట్లకు టెండర్స్ పిలవాలని చాడ వెంకటరెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చాడా శ్రీధర్ రెడ్డి చిగురుమామిడి మండల అధ్యక్షుడు నాగెల్లి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం.

- బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాజకీయాల్లో బహుజనులకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాసరి ఉష స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఎదుట బీసీ మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బీసీలందరూ తమ శక్తిని చాటే సమయం వచ్చిందని, ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను ఉష ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్చిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని వర్గాలతో కలిపి కమిటీని నియమించినట్లు ఆమె తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనరుగా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుల్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. మౌనదీక్షలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్మపాక తిరుపతి, కంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, బిజెపి నేత సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు డ్రైవర్లు కృషి చేయాలి

- జగిత్యాల ఆర్టీసి బస్ డిపో మేనేజర్ కల్పన

**సూర్య జగిత్యాల టౌన్**

ప్రమాదాల నియంత్రణకు డ్రైవర్లు కృషి చేయాలని జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రమాదాలపై గురువారం నాడు జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన ఆధ్వర్యంలో జగిత్యాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బం దికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమా వేశంలో ప్రయాణికులు బస్సు ఎక్కినప్పుడు దిగుతున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని బస్సు ఆగిన తర్వాతనే దిగాలని సూచించారు. సెల్ఫోన్ మాట్లా డుతూ బస్సు ఎక్కడం గానీ దిగడం గాని చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం జగిత్యాల పట్టణ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ వాహనం నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులను, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు ఆయన సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

**సూర్య ఎండపల్లి**

రైతులు దళారీల బారినపడి నష్టపోవద్దనే ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని ఉందేడ, మారేడుపల్లి, ముంజంపల్లి, గ్రామాలలో గురువారం రోజున ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రా లకు ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బి.మనోహర్ రెడ్డి, సీఈఓ సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , పొలోజీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, గాజుల విజయ్, మేకల సంతోష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలసాని మల్లేశం గౌడ్, ఆవుల తిరుపతి, గుండ సదానందం, లింగారెడ్డి, రైతులు, పోతు తిరుపతి, ఆదెపు మదనయ్య, ఆవుల లచ్చయ్య, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, నిర్వాహకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఈనెల 9న పద్మశాలి డైరెక్టర్ పదవులకు ఎన్నికలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మద్యాంతరంగా నిలిచిపోయిన సిరిసిల్ల పట్టణ పద్మశాలి ఎన్నికలకు తిరిగి నగారమోగింది. మిగిలిపోయిన పదవులకు ఈనెల 9న ఎన్నికల నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి ప్రకటించారు.సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. రెండు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కార్యవర్గం, కొన్ని డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవం కాగా కోర్టు ఉత్తర్వులతో మధ్యంతరంగా ఫలితాలను నిలిపి వేశారు.తిరిగి ఈనెల 9 ఆదివారం రోజున డైరెక్టర్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి మామిడాల భూపతి తెలిపారు.పోటీలో ఉన్న డైరెక్టర్ అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలి..

- జిల్లా పంచాయతీ అధికారి రేవంత్..

**సూర్య మెట్‌పల్లి రూరల్ :-**

గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధానికి అధికారులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ అన్నారు. గురువారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ప్రతి రికార్డ్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాన్ని, డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని, గ్రామ పంచాయతీ ద్వారా ప్లాస్టిక్ ను సేకరించి నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. ఆయన వెంట డి ఎల్ పి ఓ. సుదర్శన్ నాయక్, ఎంపీ ఓ మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి రవికుమార్, కరోబార్ వాసాల రాములు, ఎఫ్ ఏ. సురేష్ ఉన్నారు.

## తాడికల్‌లో ట్రాక్టర్ బ్యాటరీలు, వైబ్రేటర్ దొంగతనం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన రైతు జనగాం రవీందర్ ఇంటి వద్ద నిలిపి ఉంచిన రెండు ట్రాక్టర్ల బ్యాటరీలు, బ్రిక్ మేకింగ్ వైబ్రేటర్లు బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు అపహరించారు. దొంగిలించిన వస్తువుల విలువ సుమారు 30 వేల రూపాయలుగా అంచనా. ఈ ఘటనపై రవీందర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్ఐ శేఖర్ రెడ్డి దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## సెల్ ఫోన్ అందజేత

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది చొరవతో ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ గుర్తించి తిరిగి అందజేశారు. బాధితుడు ఓదెల కార్తీక్ (ఇప్పలపల్లి గ్రామం) తన మొబైల్ పోగొట్టుకున్న విషయాన్ని సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయగా, పోలీసులు ట్రాకింగ్ ద్వారా ఫోన్‌ను గుర్తించారు. గురువారం ఎస్ఐ శేఖరెడ్డి మొబైల్‌ను కార్తీక్‌కి స్వయంగా అందజేశారు. ఈ సంద ర్భంగా పోలీసులు ప్రజలకు సూచిస్తూ ఎవరైనా తమ మొబైల్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా పరికరం గుర్తించబడినప్పుడు తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీసులు సాంకేతిక సదుపాయాల వినియోగంతో ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్

**సూర్య సుల్తానాబాద్**



నవంబర్ 15న సుల్తానాబాద్ కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి గణేష్ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, వోద్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్, నర్సయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, గుర్ల వెంకటేష్, స్నేహ, రామకృష్ణ పాల్గొన్నారు

## రోడ్లకు మధ్యలో, ఇరువైపులా ఉన్న దారి మైసమ్మ గుడుల తొలగింపు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని రహదారులకు మధ్యలో, ప్రక్కన ఉన్న దారి మైసమ్మల చిన్న గుడులను అధికారులు అర్ధరాత్రి తొలగించినట్లు సమాచారం. రహదారులు, జలాశయాలు, రైల్వే ట్రాక్‌లను ఆక్రమించి నిర్మించిన ఏ మతానికి సంబంధించిన కట్టడాలనైనా తొలగించాల్సిందేనని సుప్రీంకోర్టు ఉత్తర్వులను చూపిస్తూ అధికారులు ఈ సాహసానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దారి మైసమ్మలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కనిపిస్తుంది. ఇటువంటి సున్నితమైన అంశాన్ని అధికారులు రోడ్డు భద్రతను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో చేపట్టడాన్ని సామాన్య ప్రజలతో పాటు బిజెపి పార్టీ శ్రేణులు సైతం గర్హించాయి. అర్ధరాత్రి దారి మైసమ్మ గుడుల తొలగింపు విషయం ఒక్కసారిగా దావణంలో వ్యాపించడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

